ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక
www.epaper.nijamnews.in

# నిజం

చెప్తుతాం

సంచిక : 01 సంపుటి : 60 ఎడిటర్ : క్రాంతి కుమార్ 15 - 11 - 2024 శుక్రవారం 4 పేజీలు వెల : 4/-

## డిప్యూటీ స్పీకరుగా రఘురామ ఏకగ్రీవ ఎన్నిక

**అమరావతి ( నిజం బ్యూరో )** రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకరుగా కనుమూరి రఘురామ కృష్ణరాజు బుధవారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. కనుమూరి తరఫున మూడు నామినేషన్లు దాఖల య్యాయని, ఇతరులెవరూ నామినేషన్లు దాఖలు చేయనందున రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మధ్యాహ్నం 2:40కు ఆయన్ను సభా వేదికపైకి కూటమి పక్షం నాయకులు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఎంత సంచలనం సృష్టించిందో.. రాష్ట్ర రాజకీయాల్లో రఘురామ కూడా ఇదే రీతిలో సంచల నాలు సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైన రఘురామను సభాపతి స్థానంలో కూర్చోబెట్టి అభినందించిన సిఎం ప్రసంగించారు. నాటు నాటు పాట ఎంత పాపులర్ అయిందో రఘురామ చేపట్టిన రచ్చబండ అంత ప్రజాదరణ పొందిం దన్నారు. గత ప్రభుత్వ హయాంలో రఘురామపై తీవ్ర కస్టోడియల్ టార్చర్ జరిగిందన్నారు. రఘు రామ ఎంపిగా పనిచేసిన ఐదేళ్లలో నరసాపురం నియోజకవర్గానికి రానివ్వకపోతే రచ్చబండ ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు.

**నేరస్తులకు తావు లేదు : పవన్‌కల్యాణ్**

రాజకీయాల్లో నేరస్తులకు తావు ఉండకూడదని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకరుగా రఘురామ ఎన్నిక సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ స్పీకరుగా అధ్యక్ష స్థానంలో ఉంటే మీ ముం దుకొచ్చి మాట్లాడలేని స్థితిలో వారు ఉండిపోయారని పరోక్షంగా వైసిపి నేతలను విమర్శించారు. అంతకు ముందు రఘురామను స్పీకరు అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్యేలు అభినందించారు.

## పది ఏళ్లలో 1.81 లక్షల ఉద్యోగాలు..రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

**అమరావతి ( నిజం బ్యూరో )** రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో 1,81,208 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు దక్కినట్లు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తెలిపింది. ఈమేరకు వైసిపి సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, దాసరి సుధ, విశ్వేశ్వర రాజు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం రాతపూర్వకంగా సమాధానం ఇచ్చింది. వీటిలో 1,59,924 శాశ్వత ఉద్యోగాలు ఉన్నాయి. 2019-24 మధ్య కాలంలో 1,18,359 మంది గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత ఉద్యోగులుగా నియమితులయ్యారు. వీరుగాక, వీరు గాక గత పదేళ్ల కాలంలో 41,565 మందికి మాత్రమే శాశ్వత ఉద్యోగాలు దక్కాయి. శాశ్వత ఉద్యోగాలు కాకుండా గత పదేళ్ల కాలంలో 14,850 మంది కాంట్రాక్టు ప్రాతిపదికన, మరో 6,434 మంది ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు పొందారు. అయితే వైద్య ఆరోగ్యశాఖలో 2019 నుంచి 2024 మధ్య కాలంలో దాదాపు 49 వేల మందిని నియమించగా వారిని ఏ కేటగిరిలోనూ చూపలేదు. మొత్తంగా వైద్య ఆరోగ్యశాఖలో గత పదేళ్లలో జరిగిన నియామకాలను ఈ జాబితాలో పొందుపర్చలేదు.

## భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనమే నాంది : కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) (రామరాజు) నవంబర్ 14 :** చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైనా పునాది వేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్సరించు కుని గురువారం కాకినాడ మేన్ రోడ్ లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డీఆర్ఓ పి.రమేష్ పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగించారు. పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటని, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలన్నారు. రోజు చదివే పాఠ్య పుస్తకాలతో పాటు లోక జ్ఞానం, విజ్ఞానాన్ని కలిగించే పుస్తకాలు చదవడంపై ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ చిన్నారులకు సూచించారు. రోజు పుస్తక పఠనం చేయడం ద్వారా భవిష్యత్‌కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనాన్ని నిరంతరం కొనసాగిస్తు ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. గ్రంథాలయా లలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని, ఏదైనా ఒక వస్తువు తయారీ విధానం గురించి గాని, గతంలో జరిగిన సామాజిక, చారిత్రక విశేషాలు గురించి గాని, ఎవరైనా గొప్ప వ్యక్తి గురించి

పుస్తకం ప్రాయబడి ఉంటే అది కచ్చితంగా గ్రంథాలయంలో ఉంటుందన్నారు. ఇటువంటి మంచి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధి పెరుగు తుందని మన పూర్వీకులు ప్రగాఢంగా విశ్వసించేవారని ఆయన తెలిపారు. పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చిన్నారులకు సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకట రమణయ్య నాంది పలికారన్నారు. పాకూరి నాగభూషణం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి గ్రంథాలయాల ఏర్పాటుకు ఐదు దశాబ్దాల పాటు కృషి చేశారని ఆయన తెలిపారు. తెలుగులో గ్రంథాలయాల కొరకు అయ్యంకి వెంకట రమణయ్య ఈ గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపి, దానిని వ్యాప్తి చేయడం ద్వారా గ్రంథాలయ పితామహుడుగా పేరు పొందారన్నారు. ఆయన తదనంతరం గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి పెద్దలు గ్రంథాలయాలకు ఎంతో కృషి చేశారన్నారు. గ్రంథాలయ ఉద్యమం ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంతో

సమాంతరంగా సాగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాలకు గ్రంథాలయాలు నిలయాలుగా పనిచేశాయని డీఆర్ఓ పి.రమేష్ ఈ సందర్భంగా చిన్నారులకు గుర్తు చేశారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి నాయిడు వేంకటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీస్ కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి, ఎన్‌డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలతోపాటు సాహిత్యం, సంస్కృతి, నవలలు, భక్తి, విద్య, ఆరోగ్యం, చరిత్ర తదితర రకాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, కావున గ్రంథాలయాలను అందరు వినియోగించు కోవాలని ఆయన కోరారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీఎల్‌ఎన్‌ఎస్. వర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అన్ని శాఖ గ్రంథాలయాలలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు ఈ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథా లయ విశిష్టతను ప్రజలకు తెలియజేయడం వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధురుల వేషధారణ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఇన్చార్జి ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, నిబ్బంది డి.రవి కుమార్, ఎ.వి.ఎన్.నాగేంద్ర కుమార్, ఎస్.రాజు, టి.వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ : సిఎం

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెద్ద ఎత్తున పరిశ్రమలు
- 44శాతం వరకు రాయితీలు
- శాసనసభలో పారిశ్రామిక విధానంపై సిఎం
- కార్మికుల ఊసేలేని ప్రసంగం

**అమరావతి ( నిజం బ్యూరో )** రాష్ట్రానికి 35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడిదారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంపై గురువారం సాయంత్రం శాసనసభలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పైటేబు రంగంలోనే పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయడం, వాటిని ప్రపంచ స్థాయికి అభివృద్ధి చేయడం, లావాదేవీలను ప్రపంచ స్థాయిలో నిర్వహించడం, పెట్టుబడిదారులకు భూములు, నీరు, కరెంటు వంటివి ప్రభుత్వమే సమకూర్చడం, ఉత్పత్తుల ఎగుమతులకు అవసరమైన నదుపాయాలు కల్పించడం వంటి అంశాల గురించి ఆయన వివరించారు. తన సుదీర్ఘ ప్రసంగంలో పరిశ్రమలకు అత్యంత కీలకమైన కార్మికుల గురించి, కార్మిక చట్టాల అమలు గురించి. వారి సంక్షేమం గురించి మాట మాత్రంగా కూడా ప్రస్తావించలేదు. అదే సమయంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చోటుచేసుకుంటున్న పారిశ్రామిక ప్రమాదాలు, వాటి నివారణ చర్యల గురించి కూడా సిఎం మాట్లాడలేదు. అదే విధంగా కాలుష్య నివారణకు నూతన విధానంలో ఎటువంటి చర్యలుంటాయన్న అంశాన్ని కూడా సిఎం ప్రస్తావించలేదు. ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేదే ప్రభుత్వ విధానంగా ఉంటుందని తన ప్రసంగంలో చంద్రబాబు పునరుద్ఘాటించారు. రూ.35 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా 20 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. బ్రాండ్ కంపెనీలతో పాటు నూతన బ్రాండ్లను ప్రోత్సహిస్తామని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎక్కువగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో ప్రతి చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆయన వెల్లడించారు. తీర ప్రాంతానికి దగ్గరలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రెండేళ్ల వ్యవధిలోనే ఎక్కువ ప్రాజెక్టులు వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**గత ప్రభుత్వంలో పెట్టుబడులు రాలేదు**

%గత ప్రభుత్వ హయాంలో 227 ఎంఓయులు జరిగినా రాష్ట్రానికి ఎటువంటి పెట్టుబడులు రాలేదని చంద్రబాబు చెప్పారు. గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచడం వల్ల పరిశ్రమలు మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఐదేళ్లపాటు ఇబ్బంది పెట్టారన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం 12 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారికి మరో 10 శాతం అదనంగా సబ్సిడీ ఇస్తామన్నారు. గరిష్టంగా 44 శాతం ప్రోత్సాహకాలు వస్తాయన్నారు. 18 నెలల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మరింత ప్రోత్సాహకం ఉంటుందన్నారు. పరిశ్రమలలో ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ తరగతులకు మరో 10 శాతం రాయితీలు ఇస్తామన్నారు. వీరికి శిక్షణ కూడా ఇస్తామన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులను ఎక్కువగా తయారు చేస్తే మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. సూక్ష్మచిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి రూ.50 వేల కోట్ల పెట్టుబడి లక్ష్యంగా ఆశిస్తున్నామని తెలిపారు.

**ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు**

విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరువతి, అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో ఇన్నోవేషన్ హబ్‌కు 35 నియోజకవర్గాల పరిశ్రమలను అనుసంధానం చేస్తామన్నారు.

## పక్కాగా ముడుపుల ప్లాన్ !

**అందులేదు.. ఇందు లేదు..ఎన్నెన్నో వెతికినా అవినీతి కంపే..**

**అన్నట్లుగా ఉంది ఏలూరు నగరపాలక సంస్థ ప్రణాళిక విభాగంతీరు**

**ఏలూరు జిల్లా బ్యూరో ( నిజం పత్రిక ) :** వ్యక్తిగత భవనాలు.. అపార్ట్మెంట్లు..మాల్స్, షాపింగ్ కాంప్లెక్స్ లు.. ఇలా ఏ నిర్మాణం చేపట్టినా దాని చేతులు తడపాల్సిందే. లేదంటే ప్లాన్ పత్రాలు చేతికి అందవు. సదరు నిర్మాణాన్ని సజావుగా సాధన ఇవ్వరు. ఆ విభాగంలో కింద నుండి పై దాకా ఒకటే రీతి. రాష్ట్రంలో కొన్ని నగరాల్లో పర్సంటేజీలు తీసుకుంటుండగా, ఏలూరులో మాత్రం భావన స్థాయిని బట్టి రేటు కట్టేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇది మరింతగా పెచ్చు మీరిపోయింది. ఎవరి వాటా వారికీ అందితే చాలు.. అనుమతులు లేకుండా ఏ పనైనా చేసుకోవచ్చన్నట్లుగా పరిస్థితి మార్చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జోరు కాస్త తగ్గినా పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయవలసి ఉంది. ఏ ఒక్కరి వాటా అందకపోయినా ఏ ఒక్కరి వాటా అందకపోయినా, సదరు భవనం వద్దకు చేరుకుని ఉల్లంఘనలు ఉన్నాయని, సెట్ బ్యాక్ పక్క ఇంటి మీదకి వచ్చిందంటూ ఫిర్యాదులు వచ్చాయని, పని ప్రదేశంలో ఫ్లాన్ డిస్ప్లే చేయలేదని.. ఇలా పొంతనలేనివి సాకుగా చూపి పనులు అడ్డుకున్న ఉదంతాలు లెక్కలేనన్ని. ఆనాడు వైకాపా కార్పొరేటర్లకు వాటా అందకపోయినా నిర్మాణాలకు ఆటంకాలు కలిగించిన సందర్భాలెన్నో. ఏలూరు నగరపాలక సంస్థకు భవన నిర్మాణ అనుమతులకు ఫీజుల రూపంలో కోట్ల రూపాయల్లో వస్తోంది. ఈఎంసికి అస్తి పన్ను తర్వాత అత్యధిక ఆదాయం వచ్చేది ఈ రుసుముల ద్వారానే.. గత ఐదేళ్లలో నగరంలో బిల్లర్లు అనేక ఇక్కట్లు కు గురైనట్లు ప్రచారం జరుగుతోంది. కోటమి ప్రభుత్వం వచ్చాక కొంతమంది బిల్లర్లు ప్రణాళిక విభాగం అధికారుల తీరుపై ఫిర్యాదుల వరకు వెళ్లినట్లు తెలుస్తోంది. నిర్మాణ ప్లాన్ కాపీ, మ్యాప్, సైట్ వివరాలు.. డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు, రోడ్డు వెడల్పు వివరాలు సహా అన్ని పత్రాలతో పక్కాగా నిర్మాణ అనుమతుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు తీసుకోగానే ప్రాపిజినల్ అనుమతి జారీ అయ్యేలా సాఫ్ట్వేర్ అభివృద్ధి చేసి 2016 నుంచి అమల్లోకి తెచ్చారు. నిర్మాణదారుడు ఆన్ లైన్ లో అప్లోడ్ చేసిన పత్రాలు సరైనవేనా? అన్నది పరిశీలించి సంబంధిత ప్రణాళిక అధికారి పోస్ట్ వెరిఫికేషన్చేయాలి. అక్కడి నుండే అసలు బాగోతం మొదలవుతోంది. డాక్యుమెంట్లో రోడ్ మ్యాప్ లేదని, అది మాస్టర్ ప్లాన్ రోడ్డా? లేక మరొకటా అన్నది జత చేయలేదని.. ఇలా లేనిపోని కారణాలతో పార్ట్ ఫైల్స్ రాసి సకాలంలో పూర్తి చేయరు లేదు. 15 రోజులలో పూర్తి కావలసిన పోస్టు వెరిఫికేషన్ గత ప్రభుత్వ హయాంలో మూడు నెలల నుంచి నాలుగు అయ్యేది అంటే అర్థం చేసుకోవచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితి మారుతోంది. అక్కుపెన్సి పత్రం వచ్చాక మార్ట్ గేజ్ ప్లాట్లు వెంటనే ఇవ్వకుండా జాప్యం చేసేవారు. మీ సంతృప్తి ఇవ్వమనే పరిస్థితి వచ్చింది. అధికారిక భవనాలు, అదనపు అంతస్తులకు కనీసం రు. లక్షకు తగ్గకుండా ఇవ్వవలసినదేనని కొంతమంది చెప్పారు. అవినీతిలో కారీకిపోయిన ప్రణాళిక విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ఏలూరు కమిషనర్ పై ఉంది.

# వివేకానంద పార్కు రెండుగేట్లు తెరవాలి

## - సిఎం పేషీ నుండి వచ్చిన అర్జీపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పరిశీలించిన డిఇ

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం న్యూస్ బ్యూరో ) నవంబర్ 14 :** తాజాగా ట్రాఫిక్ పోలీస్ నివేదిక తీసుకోవాలని కోరిన పౌర సంక్షేమసంఘం వివేకానందవొర్కుకు చెందిన జవహర్ వీధి బాదంవారివీధుల లోని ప్రధానగేట్లు రెండింటినీ వృద్ధుల మహిళల సౌకర్యం కోసం పార్కు వేళల్లో తెరిపించాలని పౌరసంక్షేమసంఘం ముఖ్యమంత్రి పేషీ కి పౌరసంక్షేమ సంఘం వ్రాసిన లేఖపై పై అధికారుల ఆదేశాల మేరకు స్పందించిన యంత్రాంగం తాజాగా గురువారం ప్రత్యేక పరిశీలన చేపట్టారు. కార్పొరేషన్ డిఇ లక్ష్మీ నారాయణ గురువారం సాయంత్రం పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరావును కలిసి పార్కు ప్రధాన గేట్ల గురించి పార్కింగ్ అసౌకర్యాల అంశాన్ని పరిశీలించి సి ఎం అర్జీ లో పిర్యాదు చేసిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ల కిందట కరోనా లాక్ డౌన్ లో మూసేసి న పార్కు గేట్లను తెరవక పోవడం వలన వృద్ధులు పార్కు లోపలికి వెళ్ళడం కష్టం గా తయారయ్యిం దన్నారు. పార్కు ఈశాన్యంలో స్మేరింగ్ పెట్టర్ విస్తరణ కోసం కుళాయి చెరువుని కప్పెట్టి వాకింగ్ ట్రాక్ నిర్వహణ ఛిద్రం చేసారని ఆ సమయంలో పార్కు గేట్లు తెరవ కుండా ట్రాఫిక్ పోలీస్ అంక్షలు పేరిట మూసి వేశారన్నారు. పిఠాపురం రోడ్ లో ఎస్పీ కార్యాలయం నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు వున్న సైకిల్ ట్రాక్ గొట్టాలు సిమెంటు రాళు ళ తొలగించడం వలన రోడ్ వెడల్పు పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వుందని అదే రీతిగా పార్కు మూడు వైపులా వున్న గొట్టాలు రోడ్డుపై ఎత్తుగా అమర్చిన రాళ్ళు తీయించేస్తే ట్రాఫిక్ సౌకర్యాలు పార్కింగ్ వెసులుబాటు ఉంటుందన్నారు. బాదంవారి వీధిలో మహిళా వ్యాయామ శాల వద్ద ఇరుకైన గేటు వలన తీవ్ర అసౌకర్యం వుందన్నారు. పోకిరీలు ఇబ్బందులు కలిగిస్తున్న దుస్థితి వుందన్నారు. స్వామి వివేకానంద విగ్రహం ప్రాంగణానికి 9ఏళ్లుగా రంగులు లేవని జనవరి 12న 161వ జయంతి నంద ర్భంగా అభివృద్ధి పనుల అజెండా చేపట్టాలన్నారు. పార్కుబయట లోపల ఫ్లడ్ లైట్లు వేయించాలన్నారు. ప్రహరీల పునః నిర్మా ణంలో తొలగించిన పార్కు నేమ్ బోర్డును గేటు వద్ద ఏర్పాటు చేయాలన్నారు. జవహర్ వీధిలో ట్రాన్స్ కో సంస్థ వీధి విద్యుత్ స్తంభాలు మార్చిన తరువాత వాటికి పూర్వం వున్న విద్యుత్ దీపాలను తిరిగి అమర్చలేదన్నా రు. ప్రధానరహదారుల్లో రెండు వైపులా స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బంది లేమి కారణంగా పోలీస్ అంక్షల పేరిట పార్కు గేట్లు తెరవకుండా నిర్లక్ష్యం చేస్తున్న తీరు సమంజసం కాదన్నారు. జవహర్ వీధి బాదం వారి వీధులలో పార్కు పొడవునా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ప్రమాదాలు మరణాలు గడచిన పదేళ్లుగా లేవన్నారు. ట్రాఫిక్ పోలీస్ నివేదిక తీసు కుని తాజాగా తగు చర్యలు వహించాలని కోరారు. స్పెషల్ ఆఫీసర్ కమీషనర్ కు రిపోర్ట్ పంపించి వారి ఆదేశాల తో ట్రాఫిక్ పోలీస్ నివేదిక తదుపరి ప్రక్రియ చర్యలు తీసుకోవడం జరుగు తుందని డి ఇ తెలిపారు.

# విగ్రహాల ప్రతిష్టాకార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

**తూర్పుగోదావరి జిల్లా ( బిక్కవోలు ) నవంబర్ 14.( నిజం న్యూస్ ) :** బిక్కవోలు మండలం బలభద్రపురం తాతానగరంలో శ్రీ సత్తెమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.. మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ నిర్మాణకర్తలు పోతంశెట్టి గంగిరెడ్డి,జ్యోతి దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... సత్తెమ్మ,పోతురాజు ల ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.పోతురాజు నిర్మించబడిన. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ వైసీపీ అధ్యక్షుడు కొవ్వూరి వెంకటరామారెడ్డి,ఎంపీటీసీ సబ్బిళ్ళ

సుజాత వీర్రాఘవ రెడ్డి, తేతల శ్రీనివాసరెడ్డి, మేడపాటి ఆనందరెడ్డి, కోణాల రామకృష్ణారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, పడాల వెంకటరెడ్డి, అంబటి సుబ్బారెడ్డి, నక్క సత్తిబాబు, నాగులపల్లి సురేష్, కానూరి అప్పారావు,కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# నాటు సారా అమ్మకాల పై దాడులు

**పార్వతీపురం, నవంబరు 14 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :** కొమరాడ మండలం,విక్రంపురం గ్రామంలో నాటు సారా అమ్మకాల పై దాడులు నిర్వహించి రెండు ప్లాస్టిక్ సంచులలో 340 నాటు సారా ప్యాకెట్లుతో కొమరాడ మండలం గుమడ గ్రామానికి చెందిన దేవులపల్లి నగేష్ ను అరెస్ట్ చేయడం జరి గింది అని నాటుసారా ప్యాకెట్లు స్వాధీ నపరుచుకుని నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండు కు తరలించడం జరిగిం దన్నారు. ఈ కేసుతో పాటు గా ఈ ఎస్ టి ఎఫ్, పార్వతీపురం వారు పార్వతీపురం మున్సిపాలిటీ లో దాడులు నిర్వహించి 98 సారా ప్యాకెట్లు తో పార్వతీపురం మున్సిపాలిటీ ఇందిరా కాలనీ, కొత్తవీధికి చెందిన వండాన అప్పారావు మరియు 40 లీటర్లు సారా తో పార్వతీపురం మున్సి పాలిటీ నవిరి కాలనీ కి చెందిన మీసాల రవిని అరెస్ట్ చేసి,సారా ని స్వాధీన పరుచుకొని ఇద్దరి నిందితులపై కూడా కేసులు నమోదు చేసి రిమాండు కు తరలించడం జరిగింది అని ప్రొవిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# నెహ్రూకు ఘనంగా నివాళులు అర్పించిన మోడరన్ అధినేత జి.వి.రావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం ) నవంబర్ 14 ( నిజం న్యూస్ ) :** బాలల దినోత్సవం సందర్భంగా, నెహ్రూ జయంతి పురస్కరించుకొని గురువారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో నెహ్రూ విగ్రహానికి మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోడరన్ ఎన్. ఎస్. యూనిట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... తరాలు మారిన నిరంతరం గుర్తుండే అరుదైన నాయకుడు నెహ్రూ అని కొనియా డారు. బాలలంతా నెహ్రూ స్ఫూర్తితో ముందుకి సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, ఎన్. ఎస్. ఎస్.కో -ఆర్డినేటర్ జి మాణిక్యం, విద్యార్థులు, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై పెట్టిన కేసులు కొట్టివేత

**ఏలూరు నవంబర్ 14 ( నిజం పత్రిక బ్యూరో రామ్మోహన్ రావు ) :** దెందులూరు నియోజకవర్గం పెదవేగి, పెదపాడు మండలాల్లో చింతమనేని ప్రభాకర్ పై నమోదైన రెండు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను ఏలూరు జిల్లా కోర్టు గురువారం కొట్టివేసింది.గత ప్రభుత్వ హయాంలో నాటి సీఎం జగన్ సూచనల మేరకు చింతమనేనిపై వలు తప్పుడు కేసులను నమోదు చేసి ఎలాగైనా లొంగదీయలనీ ఎన్నో విధాలుగా అప్పటి వైసిపి ప్రభుత్వం యత్నించింది చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో, తప్పుడు కేసులకు భయపడకుండా ప్రజా క్షేత్రంలోనే ఉంటూ నియోజక వర్గ ప్రజలకోసం అండగా నిలిచిన చింతమనేని ప్రభాకర్ పై తప్పుడు కేసులను కొట్టేస్తూ గురువారం కోర్టు తీర్పు ఇవ్వటంతో అటు టిడిపి నాయకులు, చింతమనేని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

# అరకు వేలి డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14 :** అరకు వేలి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 14/11/2024 నుండి 21/11/2024 తేదీ వరకు జరుగు జాతీయ లైబ్రరీ వారోత్సవాలు ఘనంగ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమములో పిల్లలను ఉద్దేశించి లైబ్రరీ వారోత్సవాలు ఎందుకు జరుపు కోవాలో, అలాగే లైబ్రరీ యొక్క ప్రాముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపాల్ గా., డీర్ . కే . భరత్ కుమార్ నాయక్ గారు తెలిపారు, పోటీ పరీక్షలకు లైబ్రరీ ఎంత దోహద పడుతుందో వైస్ - ప్రిన్సిపాల్ డీర్ .కే . పుష్పు రాజు తెలిపారు, లైబ్రరీ లో విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా పుస్తకాలు తీసుకొని ఉపయోగించు కోవలని లైబ్రరీ ఇన్చార్జి డీర్ . పి . కొండబాబు గారు తెలిపారు. లైబ్రరీ లో విద్యార్థులు ప్రతి రోజు ఒక గంట సమయాన్ని కేటాయించి అనేక విషయాలు తెలుసు కోవాలి డీర్ . కృష్ణ మోహన్ (ఎకనామిక్) తెలిపారు, భారత దేశంలో ఒకప్పుడు ఎంతో ప్రాముఖ్యత కలిగిన విశ్వ విద్యాలయాలు ఉండేవి, ఆ విశ్వ విద్యాలయాలను ఎందుకు ధ్వంసం చేశారో తెలుసు కోవాలి అని పి . సుందరి రాణి (హిందీ) మేడం అన్నారు, ఈ యొక్క కార్యక్రమానికి ఎల్ఎంసి. గణేష్, ఎన్ఎస్ఎస్ఓ పిఓవై . విజయలక్ష్మి, కే . సునీల్, స్ . అప్పారావు ( పీడీ ), స్ . సొంబాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ కనెక్ట్ విట్ టెండర్ వర్క్ ద్వారా బంధవీధి గ్రామంలో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమం

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14 :** అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్త వీధి మండలం, పెదవలస గ్రామ పంచాయతీ, పరిధిలో గల "బంధవీధి గ్రామానికి గాను గతంలో వేసిన టెండర్ వర్క్ కు గవర్నమెంట్ ఏర్పాటు చేసిన "జలజీవన్ మిషన్ కనెక్టివిట్ టెండర్ వర్క్"ద్వారా 'వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ఈరోజు పెదవలస గ్రామ పంచాయతీ, బంధవీధి గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో భూమి పూజ చేసిన' పెదవలస గ్రామ పంచాయతీ, సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ పెద్దలు, పాల్గొని ఈ శంకుస్థాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం స్థానిక 10వ వార్డు నెంబర్ స్ .చంటిబాబు సారథ్యం వహిస్తూ స్థానిక గ్రామస్తులందరూ పాలు పంచుకొని, (కాంటాక్ట్) దేశెట్టి పవన్ కుమార్, అలాగే స్థానిక గ్రామస్తులు ఆహ్వానం మేరకు వచ్చిన గ్రామ పంచాయతీ పెద్దలందరికీ కూర్చోబెట్టి వారు ఏర్పాటు చేసిన (ప్రేమ పూర్వకమై నటువంటి అల్పాహార విందులో భాగ్య స్వాములై నారు.ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ పంచాయతీ పెద్దలు, సర్పంచ్ పి.వంశీ కృష్ణ, మండల వైస్. ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, 10వ వార్డ్ నెంబర్ స్ .చంటి బాబు, కూటమి నాయకులు, గ్రామ పంచాయతీ, వైసీపీ సీనియర్ నాయకులు, వైస్.సర్పంచ్ కుమారి /( రమేష్ ) స్థానిక గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

# బాలల దినోత్సవం ఘనంగా

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14 :** గూడెం కొత్త వీధి మండలంలో రింతాడ పంచాయితీ లో ఊబపాలం అంగన్వాడి కేంద్రం లో లిబాలల దినోత్సవం లి ను చిన్నారుల సమక్షంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మోహిని,బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జి కే వీధి మండల కన్వీనర్ సోమేష్ కుమార్(ఉప సర్పంచ్), అంగన్వాడి కార్యకర్త సత్యవేణి ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారి బాలులకు చాక్లెట్లు బిస్కెట్లు

ఐసిడిఎస్ సూపర్వైజర్ మోహిని పంచారు.

# అరుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14 :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ నాయక్ మరియు అధ్యాపకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి వారి స్మృతికి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1889 నవంబర్ 14న ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రా రాజ్ లో జన్మించిన నెహ్రూ భారత స్వతంత్ర సముపార్జనలో కీలకపాత్ర వహించారు అని అన్నారు. చిన్నారులను అమితంగా ఇష్టపడే నెహ్రూ పుట్టినరోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి ఎం అనిత కుమారి మాట్లాడుతూ నెహ్రూ ప్రపంచ శాంతి

కోసం అంతర్జాతీయ సంస్థల్లో మన భారతదేశం పాత్రను తెలియజేస్తూ అనేక కార్యక్రమాల్లో ముందంజలో ఉంటూ ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కాపాడారు అని అది మనకు ఎంతో గర్వకారణం అని అన్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్ పి సుందరి రాణి వి కామేశ్వరరావు ఎన్ అప్పారావు ఎస్ సోంబాబు కే సునీల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ - యోజన

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) (రామరాజు) నవంబర్ 14 :** ఈరోజు కాకినాడ జగన్నాధపురం 25వ డివిజన్ స్వర్ణ దేవి నగర్ పప్పులు మిల్లు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి కోళ్ళిలి గడ్డ గంగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతులు సి ఎస్ సి సర్టిఫికెట్ ఉన్న ఏళ్ల వీరాంజనేయ సతీష్ గారి ద్వారా అర్హులైన మత్స్యకారులకు మత్స్యకార కార్డులను గంగరాజు గారి కార్యాలయం వద్ద తయారుచేసి ఇవ్వడం జరిగింది, సి ఎస్ సి అనుమతులు లేనిచో మత్స్యకార కార్డు నమోదు చేసే తరుణంలో అక్షరాల్లో చిన్నచిన్న తప్పిదాలు జరిగిన సవరించడానికి అవకాశం ఉండదు గనుక సి ఎస్ సి సర్టిఫికెట్ ఉన్న వారి దగ్గరనే కార్డులు తయారు చేయించు కోవాలని ఇప్పటివరకు ఈ లబ్ది పొందని వారు ఎవరైనా ఉంటే గంగరాజు గారి ఆఫీసు కు వచ్చి నమోదు చేయిం చుకోవాల్సిందిగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మహిళా



మోర్చా జిల్లా అధ్యక్షురాలు మేడ విజయలక్ష్మి పరమేశ్వరరావు పార్వతి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ పథకం ఈ కార్డు ద్వారా పొందేటి ఫలాలు, అసంఘటితంగా ఉన్న మత్స్య రంగాన్ని సంఘటితం చేయడంతో పాటు మత్స్య రంగ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు సాయపడేలా సంస్థాగత ఆర్థిక సాయాన్ని అందించడానికి ' ప్రధానమంత్రి మత్స్య సంపద'పథకానికి, అనుబంధ పథకంగా "ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన (పిఎం-ఎం కె ఎస్ ఎస్ వై)"ను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. లబ్దిదారులు : మత్స్యకారులు, చేపలు (ఆక్వాకల్చర్) రైతులు, చేపల కార్మికులు, చేపల విక్రేతలు, భారతదేశంలో నమోదైన యాజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, కంపెనీలు, సొసైటీలు, లిమిటెడ్ లయబిలిటీ భాగస్వామ్యాలు (ఎల్ ఎల్ పి లు), సహకార సంఘాలు, సమాఖ్యలు, స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి లు), చేపల పెంపకం ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ ఎఫ్ పి ఒలు), చేపల పెంపకం, ఆక్వాకల్చర్ విలువ గొలుసులలో నిమగ్నమైన స్టార్టప్ ల రూపంలోని సూక్ష్మ, చిన్నతరహా సంస్థలు, ఎఫ్ ఎఫ్ పి ఒ లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ పి ఒలు), అలాగే మత్స్యశాఖ ఇతర లబ్ధిదారులను కూడా నిర్దేశిత లబ్ధిదారులుగా చేర్చవచ్చు. ప్రయోజనాలు : దీనివల్ల 1.7 లక్షల మందికి ఉద్యోగాలొస్తాయి. 6.4 లక్షల మంది చిన్న చిన్న వ్యాపారవేత్తలకు, 5,500 మత్స్యకార సొసైటీలకు రుణాలు లభిస్తాయి. వ్యాధుల వల్ల చేపల చెరువులు నష్టపోకుండా బీమా కవచం ఉంటుంది. విలువ జోడించడం ద్వారా ఎగుమతుల్లో పోటీ పెరుగుతుంది. దేశీయంగానూ నాణ్యమైన చేపలు లభ్యమవుతాయి.

# శ్రీశ్రీశ్రీ కోటి లింగేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట

## మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14 :** పత్రిక ప్రకటన వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం, బడిమెల పంచాయితీ,పల్లూరు గ్రామస్తుల పిలుపు మేరకు ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి పాల్గొనటం జరిగింది... గిరిజన ప్రాంత యొక్క సంప్రదాయాలతో, దుశ్శాలువాతో ఘనంగా ఆహ్వానం పలకిన గ్రామస్తులు పండితులు ... అలాగే ముందుగా గంగులయ్య మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా నాకు ఆహ్వానించిన గ్రామస్తులకు ధన్యవాదములు తెలిపారు..అలాగే ఆ శ్రీశ్రీశ్రీ కోటి లింగేశ్వర స్వామి వారి యొక్క ఆశీస్సులు ఎల్లపుడూ గిరిజన ప్రజానీకం మీద ఉండాలని కోరుకున్నారు... అలాగే ఆలయం యొక్క విశిష్టత కోసం ప్రసంగిస్తూ కాలం చెల్లెకా కాటికే కదా వెళ్లేదని కాలిస్తే ఏంటి, కప్పెడితే ఏంటి పరమేశ్వరుడు లేదు అని చెప్పడానికి అన్నులుంటే ఎవరికి గొప్ప చివరికి రెండు అస్థికలే కదా నీ ఉనికిని కడతెర్చేది ఎన్ని బంగాలాున్న పిడికెడు బూదిదే కదా నిన్ను రూపంలే లేకుండా చూపించేది అని, కులాల కు మతాలకు అతీతంగా మన మతాన్ని ప్రేమి ంచండి అలాగే ప్రతి మతాన్ని గౌరవించడం మన హిందూ యొక్క సంప్రదాయం అని వివరించారు...అలాగే గిరిజన ప్రాంత అభివృద్ధికి కులాలకు మతా లకు అతీతంగా గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చెయ్యాలని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలని తెలిపారు... ధర్మం ఎటువైపు ఉ ంటే అటువైపే విజయం ఉంటుంది.. ధర్మానికి ఆపద ఎక్కువ అడుగడుగునా కష్టాలు ఎన్ని కష్టాలు ఎదురైనా అంతిమంగా ధర్మమే గెలుస్తుందని అని వివరించారు... ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్,కుమార్ ,కార్య నిర్వహణ సభ్యులు వంపూరు సురేష్, తరద రమేష్ నాయుడు, వంతాల ఈశ్వర్ నాయుడు, పాడేరు మండల నాయకులు కుంచే దేవేంద్ర ప్రసాద్, మజ్జి నంతోష్ గంగులయ్య గారి పుత్రుడు వంశీ,స్థానిక బడిమేల పంచాయతీ సర్పంచ్ సోమేలి లక్ష్మణ్ రావు, గుడి పూజారి సోమెలి లక్ష్మయ్య, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ ఐడీఎ ఆధ్వర్యంలో "ప్రపంచ డయాబెటిస్ " దినోత్సవం"

**- స్థానిక డైట్ ఆసుపత్రి లో కాకినాడ ఐడీఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సంధర్భంగా కాకినాడ ఐడీఎ అధ్యక్షుడు డా నాగేంద్ర అధ్యక్షతన డయాబెటిస్ పై అవగాహన మరియు వైద్య పరీక్షలు నిర్వహించి ,అవసరమైన వారికి మందులు రక్త పరీక్షలు నిర్వహించారు.**

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 14 :** రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని 1991లో ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫౌండేషన్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో స్థాపించారని,. ఇది 2006లో యు ఎన్ తీర్మానం 61/225 ప్రకారం అధికారిక ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా గుర్తించబడింది. అదనంగా, 1922లో చార్లెస్ బెస్ట్‌తో కలిసి ఇన్సులిన్‌ను కనుగొన్న సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన రోజు జ్ఞాపకార్థం నవంబర్ 14వ తేదీని ఎంచుకున్నారని , అప్పటి నుంచి ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరే ఆరోగ్య అవగాహన ప్రచారంగా మారిందని తెలిపారు. ఎండోక్రైనాలజిస్ట్ డా భీమాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ" ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకునే ముఖ్యమైన వార్షిక కార్యక్రమం అని మధుమేహం గురించిన అవగాహనను ఒక కీలకమైన ప్రపంచ ఆరోగ్య సమస్యగా మరియు వ్యాధి నిర్ధారణ, నిర్వహణ మరియు నివారణను మెరుగుపరచడానికి అవసరమైన వ్యక్తిగత మరియు సామూహిక చర్యలను నొక్కిచెప్పేందుకు ఇది జరుపుకుంటారని 2024లో, ప్రపంచ మధుమేహ దినోత్సవం యొక్క థీమ్ " బ్రేకింగ్ అప్రంకులు, అంతరాలను తగ్గించడం " మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడం మరియు మధుమేహంతో బాధపడుతున్న వారందరికీ సమగ్రమైన మరియు నాణ్యమైన మధుమేహ చికిత్స మరియు సంరక్షణ అందుబాటులో ఉండేలా చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆధారం చేస్తుందని మధుమేహం యొక్క సాధారణ లక్షణాలు నోరు ఎండిపోయి దాహం పెరిగింది. వివరించలేని బరువు తగ్గడం తరచుగా మూత్రవిసర్జన అస్పష్టమైన దృష్టి అలసట చేతులు లేదా కాళ్ళలో తిమ్మిరి నెమ్మదిగా కోతలు మరియు పుండ్లు

నయం కాకపోవడం శారీరకంగా చురుకుగా ఉండటం ఆరోగ్యకరమైన బరువును సాధించడానికి పని చేయడం ఒత్తిడి మరియు ఆందోళనను నియంత్రించడం మద్యం వినియోగం పరిమితం చేయడం ఆరోగ్యకరమైన నిద్ర చక్రం నిర్వహించడం ధూమపానం మానేయడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తే మంచి జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో ఎనభై మందికి వైద్య సేవలందించారు.

# టిటిడి సెంటర్‌లో నెహ్రూకి నివాళి

**- చాచాజీ చిత్రానికి బాలలతో పుష్పాంజలి..**

**- 76వ రిపబ్లిక్ డే రోజున నెహ్రూ బస్ట్ సైజ్ కాంస్య ప్రతిమ నిలపాలని పౌరసంఘం వినతి**

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నంబర్ 14 :** భారతభౌభ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సంద ర్భంగా చాచా నెహ్రూకి బాలలతో పౌర సంక్షేమ సంఘం పుష్పాంజలి నిర్వహించింది. జంక్షన్ రోడ్డులో నెహ్రూ చిత్రాన్ని లిఖించి పుష్పాలతో అలంకరించి నివాళుల ర్పించారు. బాలలకు బహుమతులు పంపిణీ చేసారు. పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ 1964లో నెహ్రూ మరణించిన కాలంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అప్పటి స్వాతంత్ర్య సమర యోధులు జిల్లా కేంద్రంలో తొలిసారిగా బస్ట్ సైజు నెహ్రూ విగ్రహాన్ని ఇప్పటి టిటిడి సెంటర్ గా పిలుస్తున్న అప్పటి బాలాజీ చెరువు జంక్షన్ లో ప్రతిష్ట చేసి టౌన్ రైల్వే స్టేషన్ నుండి వార్ఫ్ రోడ్ వరకు వున్న రహదారికి జవహర్ వీధిగా నామకరణంచేశారన్నారు.అప్పటి కలెక్టర్ ద్వారా ఆవిష్క రించిన అధ్యాయం నగరవాసరత్నవరిత్ర కు ప్రతిష్టాత్మక మయ్యిం దన్నారు. 1996 లో అప్పటి ఆర్ డి వో రేఖారాణి రోడ్ విస్తరణ రీత్యా విగ్రహాన్ని తొల గించగా విస్తరణ పనుల నంతరం అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రభాజోసెఫ్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని కార్పొ రేషన్ నిధులతో తయారుచేయించి పునః ప్రతిష్ట చేశార న్నారు. 2017లో స్మార్ట్ సిటీ నిధులతో ఆధునిక పెట్టెర్ నిర్మాణం జరిగిం దన్నారు. కారణాలు ఏమైనప్పటికీ 2021లో విగ్రహాన్ని తొలగించి వివేకానంద పార్కు జవహర్ వీధి ఆవరణ లో నిలిపారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల స్మారకంగా బస్ట్ సైజ్ నెహ్రూ కాంస్యప్రతిమ ను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వుండే రీతిలో పునః ప్రతిష్ట చేసేందుకు జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి సగిలి షాన్ మోహన్ అనుమ తించాలని కోరారు. 2025 జనవరి 26 న 76వ రిపబ్లిక్ డే సందర్భంగా టిటిడి సెంటర్ లో నెహ్రూ బస్ట్ సైజ్ కాంస్య ప్రతిమను స్వాతంత్ర్య సమరయో ధులకు అంకితంగా నెలకొల్పే చర్యలకు జిల్లా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సీటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వరరావు (కొండ బాబు) పంతం వేంకటే శ్వరరావు (నానాజీ) ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారా యణ ప్రభుత్వ పరంగా పూనుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు సహకరించా లని విజ్ఞప్తి చేసారు.

## మెగా జన్ మన్ కార్యక్రమంలో పాల్గొంటున్న గిరిజన బృందం

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 14 :** భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా విజయవాడలో ఈ నెల 15 నిర్వహిస్తున్న జన్ మన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బిడిఒకే బృందం గురువారం పాడేరులో బయలుదేరి విజయవాడ ప్రయాణ మయ్యారు. దింపా కళాకారులు, లక్క బొమ్మలు తయారీ కళాకారులు, జన్ మన్ కార్య క్రమంలో లబ్ధి పొందిన ఆధార్ లబ్ధిదారులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పొందిన లబ్ధిదారులు 44 మంది గిరిజనులు జన్ మన్ కార్యక్రమం లో పాల్గొనేందుకు వెళుతున్న సభ్యుల బస్సును బిడిఒ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి సంయుక్తంగా గురువారం ఉదయం బిడిఒ కార్యా లయం వద్ద జండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీవో ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు బిడిఒ పరిధిలో విడిఒకేలు నిర్వహిస్తున్న ఉత్సవులపై స్టాల్ చేస్తారని చెప్పారు. గిరిజన కళాకారులు దింపా నృత్యం, స్వయం సహాయక బృందం సభ్యులు కోలాటం ప్రదర్శన చేస్తారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజెన్సీలో అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో ముచ్చటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది అప్పారావు విడిఒకే సభ్యులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

**పార్వతీపురం మన్యం జిల్లా, నవంబరు 14 ( నిజం చెవుతాం ప్రతినిధి) :** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా డివియం ఉన్నత హైస్కూల్లో జాతీయ బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముఖ్య ఏఎస్పీ అతిథిగా ఏఎస్పీ ఏ.ఎస్.పి అంకిత సురాన పాల్గొన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు నైతిక విలువలు కమ్యూనికేషన్ వంటి అంశాల గురించి బాల బాలికలకు క్లుప్తంగా వివరించడం జరిగింది. భవిష్యత్తులో నైతిక విలువలు యొక్క ఉపయోగం గురించి చెప్పారు. బాలల చట్టాల గురించి కూడా తెలియజేశారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. ఎస్.రాణి మాట్లాడుతూ బాల బాలికలు అందరు కూడా బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాం క్షలు తెలియజేశారు. ముఖ్యంగా ఆడపిల్లలు తెలుసుకోవలసిన గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ గురించి ఐ.సీ.డీ.ఎస్. పీ. డి ఎమ్. ఎస్.

రాణి తెలిపారు.బాలల అందరు భవిష్యత్తు గురించి ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకో వాలని నిర్దేశిం చారు .సోదల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చైల్డ్ హ్యారేజెస్ గురించి వివరిస్తూ ఇది సాంఘిక దురాచారంగా మారిపోయింది.దీనికి బాలికలు ఎవరు కూడా బలి కాకుండా ఉండాలని, ఎవరైనా బాల్య వివాహాలు జరిగినచో 1098 కి కాల్ చేయవలసిందిగా సోదల్ ఆఫీసర్ తెలియజేశారు.డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ ఏ సత్యనారాయణ మాట్లాడుతూ బాలికలను ఉద్దేశించి పోక్సో చట్టం గురించి మరియు బాలల న్యాయ చట్టాల గురించి వివరించి జాతీయ బాలల దినోత్సవం గురించి క్లుప్తంగా తెలియజేశారు.

# అధికారులు మారినా.. నిద్రమత్తు వీడని కాకినాడ నగరపాలకసంస్థ

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం న్యూస్ బ్యూరో ) ( రామరాజు) , నవంబరు 14 :** గత కొద్ది నెలలుగా కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో పలువురు అధికారులు ఎన్నికల అనంతరం బదిలీలు కాగా, మరికొందరు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అయితే ఆ అధికారులు బదిలీపై వెళ్లి నెలలు గడుస్తున్నా... కాకినాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కొందరు ప్రబుద్ధుల కారణంగా కార్యాలయంలో ఉన్న బోర్డులపై పాత పేరే దర్శనమి స్తోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా కాకినాడ నగర పాలకసంస్థ కార్యాలయంలో ఉన్న బోర్డుపై నమాచార హక్కు చట్టం కింద ఏర్పాటు చేసిన బోర్డు దర్శనమి స్తోంది. అత్యంత విలువైన సమాచారమక్కు చట్టం ద్వారా సమాచారం రెప్పే అధికారుల పేరే మార్పు చేయకుండా ఉన్నారంటే నగరపాలక సంస్థలో ఉద్యోగులు ఎంత బాగా పనిచేస్తున్నారో అర్థం చేసుకో వాలి. అప్పిలేట్ అధారిటీగా



ఉన్న సీహెచ్ నాగసరసింహా రావు మున్సిపల్ ఆర్జేడీగా బదిలీ అయ్యారు. అలాగే కార్పొరేషన్ ఆఫీసర్, మేనేజర్గా ఉన్న కర్రి సత్యనారాయణ అకౌంటెంటుగా బదిలీ అయ్యారు. ఈ మార్పులు జరిగి చాలాకాలం అవుతున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొందరు ఉద్యోగులు తాము ఆడించే ఆటగా పనిచేస్తూ నగరపాలకసంస్థకు చెడ్డపేరు తెస్తున్నారు. ఇటువంటి ఉద్యోగులపై ఇకనైనా ఉక్కుపాదం మోపి సమాచారం తెలియచేసే బోర్డులను మార్పు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కాకినాడ పి ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ రూమ్ లో హరీష్ స్పోర్ట్స్ అధినేత ఆధ్వర్యంలో**

# నూతనంగా టి.టి. రూమ్ ప్రారంభోత్సవం

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) (రామరాజు) నవంబర్ 14 :** క్రీడాకారుల అవసరాలను ఒక క్రీడా కారుడుగా తానే ముందుగానే గుర్తించి వారికి అవసరమైన క్రీడా మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ అభినందనీయుడు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యూకేషన్ రూమ్ లో హరీష్ స్పోర్ట్స్ సౌజన్యంతో నూతనం గా ఏర్పాటు చేసిన టి.టి. రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్ర మానికి స్కూల్ వ్యాయ మ ఉ పాధ్యాయుడు పట్టాభి అధ్యక్షత వహించగా హరీష్ స్పోర్ట్స్ అదినేత తలాటం హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. కార్యక్రమంలో పాల్గొ నేందుకు విచ్చేసిన హరీష్ కు వ్యాయమ ఉపాధ్యాయులు పూల మాలలు పట్టు కండువా వేసి స్వాగతం పలికారు. టి.టి.రూమ్ను తలాటం హరీష్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి టి.టి. బోర్డు ప్రారంభించారు. ప్రారంభోత్సం సందర్భంగా కాసేపు వ్యాయమ ఉపాధ్యా యులలో కలిసి హరీష్ టి.టి. ఆడారు.అనంతరం జరిగిన సమావేశానికి స్కూల్ పి.ఇ.టి. పట్టాబి అధ్యక్షత వహించగా హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ముఖ్య

అతిథిగా పాల్గొనగా ఎం.ఇ.ఒ. 2 రవి విశిష్ట అతిథిగ్గాను, స్కూల్ హెచ్.ఎం. (ప్రేమజ్యోతి, రిటైర్డ్ ఎ.ఎస్.ఐ. వెంకటేశ్వర రావు, టి.టి. కోచ్ సింగరాజు, పి.ఆర్. డిగ్రీ కాలేజ్ పి.డి. వర్మ, కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగా వెంకట శివరామకృష్ణ గౌరవ అతిథులు గా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అతిథులు ఎం.ఇ.ఒ. 2 రవి, రిటైర్డ్ పోలీస్ అధికారి వెంకటేశ్వర రావు, పి.డి. వర్మ, హరీష్ క్రీడా రంగానికి అందిస్తున్న సేవలను అభినందించారు. తలాటం హరీష్ మాట్లాడుతూ ఒక క్రీడాకారుడి కష్టలు తెలిసిన తాను క్రీడాకారులకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించి వారిని ప్రోత్సహిస్తునట్లు తెలిపారు. అనంతరం వ్యాయమ ఉపాధ్యాయులు స్కూల్ హెచ్.ఎం. (ప్రేమజ్యోతి హరీష్ కు సాలువా కప్పి పూలమాలవేసి సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈకార్యక్రమంలో పి.డి. కె.శ్రీనివాస రావు, కె,నాగబింగేశ్వరరావు, వి. మాచ్చరావు, పి.శ్రీనివాస్, పి.ఇ.టి. అసోసియేషన్ నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గాప్రసాద్‌కు లోకేష్ ఫౌండేషన్ ఘన నివాళులు

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ బ్యూరో ( రామరాజు) నవంబర్ 14 :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు స్వర్గీయ మండపాక దుర్గాప్రసాద్ 31వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్,కర్రి వీరబాబు మండపాక దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు దుర్గాప్రసాద్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు ఏర్పరచిన భోజనాలను అన్న ఎన్టీఆర్ జనార్దన్ బ్యారేజ్ ద్వారా 909వ రోజు పేదలకు భారీ ఎత్తున అన్నదానం చేశారు. అదేవిధంగా ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ రాజు కాకినాడ నగర కార్యదర్శి కానులు ఏర్పర్చిన ఐదు కేజీల బియ్యం బ్యాగులు, మహిళలకు చీరలు వంపిణీ జరిగింది. సుబ్బు మాట్లాడుతూ 2014లో ఫౌండేషన్ ఏర్పరిచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన దుర్గాప్రసాద్ మన మధ్య లేకపోయినా

ఆయన ఆశయాలు కొనసాగిస్తున్నామన్నారు.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి అందగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కాకినాడ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు తాతగారు చోడిశెట్టి అప్పారావు స్వర్గస్తులైన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో అదప జగదీష్, మండపాక నాగబాబు, కర్రి వీరబాబు, మండపాక నీతామహాలక్ష్మి, మండపాక సాయిరాం, మండపాక శ్రీను వారి కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలను పనులకు నియమిస్తే కఠిన చర్యలు : కార్మిక శాఖ అధికారి స్నేహా

**కాకినాడ జిల్లా పెద్దాపురం కాకినాడ జిల్లా బ్యూరో ( రామరాజు) నవంబర్ 14 :** 18 ఏళ్ల లోపు బాల బాలికలను పనులలో నియమిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని కాకినాడ సెక్టార్ 2 కార్మిక శాఖ అధికారి స్నేహా హెచ్చరించారు నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా పెద్దాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన పై పట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా సెంటర్లోని పలు షాపులలో ఆకస్మిక తనిఖీలు

నిర్వహించి నలుగురు బాల కార్మికులను గుర్తించారు వీరంతా 17 16 ఏళ్ల లోపు వయసు వారు కావడంతో వారిపై కార్మిక శాఖ చట్టపరమైన చర్యలు చేపట్టింది సదరు షాపుల యజమానులకు నోటీసులు ఎవరు ఉన్నట్టు కార్మిక శాఖ అధికారి స్నేహా తెలిపారు ఈ సందర్భంగా షాపింగ్ మాల్స్ హెమామ్ నీట్స్ మిల్క్ ప్రొడక్ట్స్ మెకానిక్ షాప్స్ కిరాణా షాపులు ఇతర షాపులలో బాలల చట్టాలపై న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు మడికి రాంబాబు అత్తిలి ప్రజలకు అవగాహన కల్పించారు పట్టణంలో మున్సిపల్ సెంటర్ నుండి గుర్రాల సెంటర్ వరకు మెయిన్ రోడ్డు వెంబడి వివిధ షాపులను తనిఖీలు చేస్తూ ర్యాలీ సాగించారు కార్యక్రమంలో క్రాఫ్ట్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి లక్ష్మి పారా లీగల్ వాలంటీర్లు మాసా చందర్రావు (చందు.) కొమ్మోజి వెంకట లక్ష్మి విజయలక్ష్మి నూతలపాటి అప్పలకొండ కుంచె నాని బాబు రెహమాన్ జి ఎస్ ఎన్ మూర్తి భాస్కరరావు కానిస్టేబుల్ ఈశ్వర్ నాగ్ తదితరులు పాల్గొన్నారు

# పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు నవంబర్ 14 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుస్తక పఠనంపై కార్యక్రమంలో పాల్గొన్నవారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థినులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తొలుత గ్రంథాయలంలోని సందర్శన పుస్తకంలో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిన్నతనం నుంచే పుస్తకాలు చదివే అలావాటు వల్ల లక్ష్యాన్ని నిర్ధారించుకొనే స్పృహ ఏర్పడుతుందని తద్వారా లక్ష్యాన్ని చేరుకునే పట్టుదల వస్తుందని స్పష్టం చేశారు. పుస్తకం చదివే రుచి ఒకసారిచూస్తే పుస్తక పఠనాన్నివదిలే ప్రసక్తే ఉండదన్నారు. తన తండ్రి ప్రోత్సాహంతో వారి తెచ్చిన పుస్తకాలను చదవడం మూలంగానే నేడు ఈస్థాయికి చేరుకోగలిగానని ఆనాటి పుస్తక పఠనం మధుర స్మృతులను కలెక్టర్ వెట్రిసెల్వి పిల్లలకు వివరించారు. పుస్తకాలు చదివినవారు లోకజ్ఞానం లోనే కాకుండా రకరకాల సామాన్యజ్ఞలలోను మెరుగైన ప్రతిభను కనవరుస్తున్నారన్నారు. పుస్తకాలు చదవడం అనేది సాహిత్య పరిచయానికో, కాలక్షేపానికో కాదని పుస్తక పఠనం వల్ల మానసిక పరిధి విస్తరిస్తుందన్నారు. టీవీజిలోనే తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. మంచి పుస్తకాలు చదవడం మూలంగా మన జీవితంపై మంచి ప్రభావాన్ని తీసుకొస్తుం దన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భాను ప్రకాశ్ జిల్లా గ్రంథాయల సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, వయోజన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకరరావు, తహశీల్దారు వి. శేషగిరి, డిప్యూటీ లైబ్రరియన్ ఎ. నారాయణరావు, వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక నిర్వాహకులు పొనుగుపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పెదపాడు శాఖా గ్రంథాలయంలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఏలూరు నవంబర్ 14 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** పెదపాడు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని పెదపాడు ఎంపీడీవో మహమ్మద్ ఆమీలు జమ భారతరత్నే తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అమిల్ జమ మాట్లాడుతూ గ్రంథాలయాల వ్యవస్థ పునరుద్ధరణకు, అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల త్యాగాలు మరువలేనివి అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, అటువంటి గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెదపాడు పంచాయతీ కార్యదర్శి డి వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథ పాఠకులు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమము నకు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేశారు. గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నేటి నుండి 20వ తేదీ వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ రవికుమార్, ఎంపీపీ స్కూల్ హెచ్ ఎం వేల్పుల ప్రభాకర్ పీఆర్వో ఏ.నరసింహారావు పెదపాడు మానవతా కన్వీనర్ కే.రామకృష్ణ, గురుకులం స్కూల్ హెచ్ ఎం.ఆర్.బెంజిమెన్, ఎన్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం శాఖ గ్రంథాలయం కార్యదర్శి జాన్ బాబు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అహ్వానితుల ందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేక గ్రీవెన్స్ యధావిధిగా "మీకోసం" : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**గూడెం కొత్త నిధి ( నిజం న్యూస్ ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 14:** ఈనెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు ప్రకటించిన విధంగా మూడవ శుక్రవారం కనుక ఈ ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది అధికారులు ఈ గ్రీవెన్స్ లో పాల్గొని వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. అదేవిధంగా, ఐటిడిఎ సమావేశమందిరంలో యధావిధిగా "మీకోసం"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగు

తుందని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. ఆరోజు ఉదయం యధా విధి గా మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు దారు లు పాల్గొనిఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు

# అంబులెన్సులు రోగులను మాత్రమె చేరవేయాలి

## ఆసుపత్రులలో అంబులెన్స్ ఫిర్యాదులకు నంబర్లు ప్రకటించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 14 :** అంబులెన్సులు రోగులను మాత్రమె చేరవేయాలని, ఇతరత్రా మందులకు, స్టేషనరీ, ఎక్సిస్మెంట్లు సరఫరాకు వినియోగించరాదని అందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ నిసి హాలు నుండి జిల్లాలోని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, ఆసుపత్రుల అధికారులతో జిల్లాలోని అంబులెన్సులు, ఫీడర్ అంబులెన్సుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంబులెన్సుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఐటిడిఎల ఆధ్వర్యంలో 70 అంబులెన్సులు, 69 ఫీడర్ అమ్బులేన్సులు, వైద్య శాఖ ఆధ్వర్యంలో 108 అంబులెన్సులు 28 ఉన్నప్పటికీ సకాలంలో సేవలు అందకపోవట0పై ఆరా తీసారు. కొన్ని వాహనాలకు డ్రైవర్లు లేకపోవటం, ఆయిల్ కు సరిపడా బడ్జెట్ లేకపోవటం తదితర కారణాలను గుర్తించిన కలెక్టర్ ముందుగా రహదారి సౌకర్యాలు లేని గ్రామాలను గుర్తించి ఫీడర్ అంబులెన్స్ ద్వారా రోగులను ముందుగానే అందుబాటులో ఉన్న అంబులెన్స్ వద్దకు చేరవేయాలని, వాహనాలు ప్రయాణానికి అనుకూలతలను గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం ద్వారా ఒక్కొక్క వాహనానికి అందిస్తున్న రూ.45 వేలు సరిపోనందున మరో రూ. 15వేలు మంజూరుకు ప్రతిపాదించాలని ఆదేశించారు. ప్రతి వాహనం ప్రతి రోజూ కనీసం నలుగురు రోగులను చేరవేసాల చూడాలని, సకాలంలో సేవల0దించడానికి ముందుకు రావాలని ఆదేశించారు, అదేవిధంగా రోగులను తరలించే సందర్భంలో అంబులెన్స్ లో అక్సిజన్ తో పాటు టెక్నికల్ సిబ్బంది అందుబాటులో ఉండే అంబులెన్సులో మాత్రమె తరలించాలని ఆదేశించారు. మృత

దేహాలను తరలించేందుకు మహా ప్రస్థానం వాహనాల సరఫరాకు ప్రతిపాదిన్చాలన్నారు. అంబులెన్సుల సేవలకు సంబంధించి తనకు, ప్రాజెక్ట్ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయని, అన్ని ఆసుపత్రులలో అంబులెన్సులపై ఫిర్యాదులకు ఫోన్ నంబర్లు ప్రకటించాలని, ఇక నుండి కలెక్టర్, పిఒలకు ఫోన్లు వస్తే సహించేది లేదని, సంబంధిత ఆర్ ఎం ఓ లు భాధ్యత వహించి అంబులెన్సు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కలెక్టరేట్ నుండి డిఎంహెచ్ఓ డా. జమల్ బాషా, ఐటిడిఎ ఎ.ఓ హేమలత, 108,104, ఫీడర్ అంబులెన్సుల ప్రతినిధులు, మండలాల నుండి ఐటిడిఎ ప్రాజెక్ట అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భరత్, డిసిహెచ్ఎస్ డా. కృష్ణా రావు, అదనపు డిఎంహెచ్ఓలు, మెడికల్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి నృత్యనికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

**- కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో దంత పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం**

**- నోటి పరిశుభ్రత ఒక ఆరోగ్యకరమైన అలవాటు- డాక్టర్ అడ్డాల**

**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 14 :** కాకినాడ ఆర్ ఆర్ నగర్ లో గల శ్రీశ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయంలో కాకినాడ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారిచే ఉచిత దంత పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ కార్యదర్శి టి తేజేశ్వరరావు తెలిపారు. కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో నృత్య కళాకారులకు దంత పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ ఐడిఏ అధ్యక్షులు,(శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ నృత్య నికేతన్ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి అవగాహన కల్పించారు. టూత్‌పేస్ట్‌తో రోజుకు కనీసం రెండుసార్లు బ్రష్ చేయాలని సూచించారు. దంతాల మధ్య శుభ్రపరచడాన్ని ఇంటర్‌డెంటల్ క్లీనింగ్ అంటారని, ఇంటర్డెంట్ క్లీనింగ్ చేసే విధానాన్ని తెలిపారు. నోటి పరిశుభ్రత అనేది దంతాలను క్రమం తప్పకుండా రుద్దడం మరియు మంచి పరిశుభ్రత అలవాట్లను అనుసరించడం ద్వారా ఒకరి నోటి కుహరాన్ని శుభ్రంగా మరియు వ్యాధులు మరియు ఇతర సమస్యలు లేకుండా ఉంచడం అని అన్నారు . దంత వ్యాధులు మరియు నోటి దుర్వాసనను నివారించడానికి నోటి పరిశుభ్రతను రోజూ నిర్వహించడం చాలా ముఖ్యం అని తెలిపారు . దంత వ్యాధుల యొక్క అత్యంత సాధారణ రకాలు దంత క్షయం, చిగురువాపు మరియు పీరియాంటైటిస్‌తో సహా చిగుళ్ల వ్యాధులు తెలిపిప్రతీ ఆరు నెలలకు ఒక సారి దంత వైద్యుని సంప్రదించాలని డా అడ్డాల అన్నారు. తల్లిదండ్రులు

పిల్లల పైన మీ అభిరుచులను బలవంతంగా రుద్దడం, వేరే పిల్లలతో పోల్చడం మంచిది కాదని అన్నారు. వారిని స్వేచ్ఛ వాతావరణంలో పెంచండి . మానసికంగా శారీరకంగా అలసిపోయే లా చేసే పాఠశాలలకు పంపకండి, రామాయణం భగవద్గీత వంటి పుస్తక పఠనం అలవాటు చేయండి అని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్య చారిని శ్రీమతి కళ్యాణి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లల భవితకు పెద్దలు భాధ్యత వహించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 14 :** పిల్లల భవితకు పెద్దలు భాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల పాటశాలలో నిర్వహించిన నెహ్రూ జన్మ దిన వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కుల గురించి ఆలోచన చేసే వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్న దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉ ండాలని, వారి భవితకు భాధ్యత వహించాలని కోరారు. పిల్లలకు చదువుకునే హక్కుతో పాటు జీవించే హక్కు, మంచి పరిసరాలు, శుభ్రత కలిగి ఉండే హక్కు ఉంటాయన్నారు. వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా మంచి వాతావరణం, జీవ వైవిధ్యం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకంటే ఉపాధ్యాయులతోనే ఎక్కువ కాలం గడుపుతారని, వారి భవితకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వారిలో నాయకత్వ లక్షణాలు కల్పించాలని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని సూచించారు. పిల్లలను ఒక ఆస్తిగా, ఒక వనరుగా గుర్తించి వారికి నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నతులుగా

తీర్చి దిద్దాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు కుమారి రజని మాట్లాడుతూ గిరి విద్యార్థుల పట్ల ప్రేమతో కలెక్టర్ వారికి బేస్ లైన్ పరీక్ష నిర్వహించి సి,డి గ్రేడుల వారికి ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారని, భవిష్యత్తులు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా మార్గదర్శి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని వాటిని సద్వినియోగం చేసులోవాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మజీ రావు మాట్లాడుతూ పిల్లలలో మానసిక ఒత్తిడి పెరిగిందని, ఒత్తిడి లేని చదువుకు అవకాశం కల్పించాలని, ఒత్తిడులను ఎదుర్కొనే విధంగా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా విదార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కలెక్టర్ చేతల మీదుగా బహుమతులు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన కలెక్టర్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పి0చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ విశ్వ, ప్రదానోపాధ్యాయులు మంజుల, పలువురు ఉ పాధ్యాయులు, పాటశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# కెసిబిఎస్‌లో సహకార వారోత్సవాలు

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ బ్యూరో ( రామరాజు) నవంబర్ 14:** ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ(కేసిబిఎస్) లో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. కే సి బి ఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి కార్యదర్శి, డైరెక్టర్లు, ఉద్యోగులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ భీమలకొండ గంగాధరం

తొలుత మాట్లాడుతూ సహకార వ్యవస్థ ప్రయోజనాలను వివరించారు. కే సి బి ఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు మాట్లాడుతూ సహకార రంగంలో కొనసాగుతున్న కే సి బి ఎస్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ఎంతో విజయవంతంగా నడుస్తోందన్నారు. సహకార వ్యవస్థ మరింత బలోపేతం చేసే దిశగా కే సి బి ఎస్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సమావేశంలో కే సి బి ఎస్ డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య,ఓబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కే సి బి ఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888